# మా ఉద్యోగాలు కాపాడండి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు దండం పెట్టి ఏఎన్ఎంల వేడుకోలు

వేములవాడ ఏరియా దవాఖానలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు దండంపెట్టి ఉద్యోగాలు కాపాడాలని కోరుతున్న ఏఎన్ఎం శైలజ

వేములవాడ, డిసెంబర్ 3: పదహారేండ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నాం.. తమ ఉద్యోగాలు కాపాడండి.. అంటూ వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రెండో ఏఎన్ఎంలు దండంపెట్టి మరీ వేడుకున్నారు. మంగళవారం ఆయన వేములవాడ ప్రభుత్వ ఏరియా దవాఖానలో అంబులెన్స్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండో ఏఎన్ఎంలు శైలజ, సరస్వతి, మంజుల, సృజన, లలిత, జయ, సుజన, షాహిన్‌బేగం, సంధ్యా మేరి, సుజాత ప్రభుత్వ విప్ శ్రీనివాను కలిసి వినతి పత్రం అందజేశారు. 16ఏండ్లుగా తాము పని చేస్తున్నామని, తమ సేవలను దృష్టిలో పెట్టుకొని.. మా ఉద్యోగాలు కాపాడండి అంటూ వేడుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడుతానని విప్ వారికి హామీఇచ్చారు. ఇక్కడ డీఎంహెచ్‌వో వసంతరావు, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, వైద్యాధికారులు, నేతలు ఉన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడమేంటి?

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి

వీర్నపల్లి, డిసెంబర్ 3: కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరాచకాలను అడ్డుకొని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడమేంటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రశ్నించే నాయకులను అరెస్ట్ చేసి.. కేసులు నమోదు చేసి నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్‌ను అరెస్ట్ చేసి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఏం సాధించారని సంబురాలు చేసుకుంటున్నారో.. కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలోనే వ్యతిరేకత మూటగట్టుకున్న ఆ పార్టీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గుగులోత్ శ్రీరాంనాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు కమటం నాగరాజు, నేతలు తులసీరాం, శేఖర్, అజయ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Mudrakolla Sridhar S/o. Late Mudrakolla Rajaiah (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town,Rajanna Sircilla Dist. my and my Father surname was changed to MUDRAKOLA SRIDHAR S/o. Late. Mudrakola Rajaiah (New Name) NTK-0000

★Mudrakola Sridhar my wife Name was Mudrakolla Tanoja (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town, Rajanna Sircilla Dist. my wife Name was changed to MUDRAKOLA TANUJA (New Name) NTK-0000

★Mudrakola Sridhar my Mother Name was Mudrakolla Durgamma (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town, Rajanna Sircilla Dist. my mother Name was changed to MUDRAKOLA Durgamma (New Name) NTK-0000

★Sudhakar Goud Mushnam (Old Name) S/o. Bhoomaiah, H.No: 2-7-16, Sanjeevaiah Nagar, Sircilla, Rajanna Sircilla Dist. T.S have my name changed as Sudhakar Mushnam (New Name) NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## 21న ఆత్మగౌరవ సదస్సు

వేములవాడ టౌన్, డిసెంబర్ 3: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఈ నెల 21న నిర్వహించే తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ సదస్సుకు కళాకారులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జరిగిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటులో కళాకారుల పాత్ర మరువలేదన్నారు. ఇక్కడ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షుడు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

## 'ఏక్ పేడ్ మా కే నామ్'

ఇల్లంతకుంట, డిసెంబర్ 3: ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం తోపాటు ముస్కానిపేటలో నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు మంగళవారం మొక్కలు నాటారు. ఇక్కడ జ్యోతి మహిళా స్వశక్తి సంఘం సభ్యురాలు మామిడి రజినీ, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, డిసెంబర్ 3: ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలశాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) 20+ దేశాల్లో విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందని జిల్లా ఉపాధి కల్పన అధికారి నీల రాఘవేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎక్స్టెంజీ కార్యాలయంలో యూకే, యూఎస్ఏ, జర్మనీ, జపాన్, ఇజ్రాయెల్, గ్రీస్, యూఏఈ సహా 20+ దేశాల్లో హెల్త్కేర్, నాన్ హెల్త్కేర్ సెక్టార్లలోని పోస్టులను భర్తీ చేయనుందని వెల్లడించారు. అధిక డిమాండ్ ఉన్న జాబ్ రోల్స్ టామ్ కామ్ ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాల కోసం నంబర్లలో (9440049 861/99519098 63) సంప్రదించాలని వెల్లడించారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

తెలంగాణ చౌక్, డిసెంబర్3: గంజాయి విక్రేతను అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ మంగళవారం తెలిపారు. సిరిసిల్ల పట్టణం పద్మనగర్‌కు చెందిన బింగి అక్షయ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉంటున్నాడు. జల్సాలకు అలవాటుపడి గంజాయి విక్రయాలు చేస్తున్నాడు. హైదరాబాద్‌లోని గంజాయి కొనుగోలు చేసి, సిరిసిల్లలో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## రైతులను కాంగ్రెస్ ఆగం చేస్తోంది

కలెక్టరేట్, డిసెంబర్ 3: గందరగోళ ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగమాగం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు అన్నల్‌దాస్ గణేశ్ మండిపడ్డారు. మంగళవారం జిల్లా సీపీఎం కార్యాలయంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. పది రోజుల్లో రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే రుణమాఫీ కానీ రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎలిగేటి రాజశేఖర్, సీపీఎం నాయకుడు నక్క దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## 6న ఈజీఎస్ సామాజిక తనిఖీ

బోయినపల్లి, డిసెంబర్ 3: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 6న ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో సబిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన రూ.4.58కోట్ల పనులకు సంబంధించి 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో సబిత తెలిపారు.

# సైలెన్సర్లు మార్చితే చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్
- అధిక శబ్దం చేసే సైలెన్సర్లు రోడ్‌రోలర్ సాయంతో ధ్వంసం

రోడ్డు రోలర్ సాయంలో సైలెన్సర్లను ధ్వంసం చేయిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 3: ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చినవి కాకుండా నిబంధనలు విరుద్ధంగా ఇష్టారీతిన సైలెన్సర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అధిక శబ్దాన్ని చేసే సైలెన్సర్లను రోడ్‌రోలర్ సాయంతో ధ్వంసం చేయించి, మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రెండు నెలల వ్యవధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 72 సైలెన్సర్లు, 3పోలీస్ సైరన్లను గుర్తించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. పోలీస్ సైరన్లు బిగించిన సుమారు 10వాహనాలపై కేసు నమోదు చేసి, సీజ్ చేసినట్లు వెల్లడించారు. శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారిపై ఫిర్యాదు కోసం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ 8712656441, వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ 8712656440 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగాలు ఇప్పించండి

కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏల వారసుల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏ జేఏసీ నాయకులు, వీఆర్ఏలు, వారసులు

కలెక్టరేట్, డిసెంబర్ 3: జీవో 81 ప్రకారం 61ఏండ్ల పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా బాధ్యుడు కోరెం రమేశ్‌పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో 61ఏండ్లు పైబడిన వీఆర్ఏలు, వారి వారసులతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేశ్ పటేల్ మాట్లాడుతూ, జీవో 81ప్రకారం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 16నెలలుగా ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు లేక వీఆర్ఏల కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా వీఆర్ఏ జేఏసీ బాధ్యులు పిట్ల రవి, అనిల్, హరీశ్, నగేశ్, లక్ష్మణ్, స్వామి, భాస్కర్, రమేశ్, పురుషోత్తమ్, లావణ్య, అనురాధ, నీరజ, తదితరులు ఉన్నారు.

## 'ఆటో బంద్' విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 3: బీఆర్టీయూ ఆధ్వర్యంలో ఈనెల 7న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులకు ఉపాధి దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారన్నారు. కుటుంబాన్ని పోషించుకోలేక.. ఆటో కిస్తీలు కట్టలేక అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆటో కార్మికులకు ఏడాదికి ₹12వేలు వెంటనే అమలు చేయాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలకు ₹10లక్షలు అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఆటో యూనియర్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

వేములవాడ, డిసెంబర్ 3: పట్టణంలోని సుభాష్‌నగర్ పద్మశాలీ కళ్యాణ మండపంలో మంగళవారం కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ మదన్ 140మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అవధూత రజనీకాంత్, అంబటి గంటాద్రి, గణేశ్, సంఘం నాయకులు రాపెల్లి శ్రీధర్, ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

వేములవాడ రూరల్, డిసెంబర్ 3: ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల వివరాలను సీఐ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామికి ఉద్యోగం ఇప్పిస్తామంటూ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పర మాల్యలకు చెందిన బందరకంటి తిరుపతి ₹2.60లక్షలు, మంచిర్యాలకు చెందిన గుమ్మా జగన్నాథరావు ₹ 2.40లక్షలు, హైదరాబాద్‌కు చెందిన పవన్‌కు ₹ 2.80లక్షలు మొత్తం ముగ్గురు ₹ 7.80లక్షలు కాజేశారు. స్వామి వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రూరల్ ఎస్ఐ మారుతి కేసు నమోదు చేశారు. బందరకంటి తిరుపతి, గుమ్మా జగన్నాథరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పవన్‌ను కూడా త్వరలోనే పట్టుకుంటామని వెల్లడించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పేవారితో జాగ్రత్తగా ఉండాలని రూరల్ సీఐ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



డీఈవో జగన్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## బాధ్యతలు స్వీకరించిన డీఈవో

తెలంగాణ చౌక్, డిసెంబర్ 3: జిల్లా విద్యాశాఖ అధికారిగా జగన్మోహన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, సిబ్బంది డీఈవోను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా, ఇక్కడ పని చేసిన రమేశ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీఅయ్యారు.

## బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

అమ్మవారికి బోనం సమర్పించడానికి నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 3: రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ధి పోచమ్మకు భక్తులు మంగళవారం ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ పుర వీధులగుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి కల్లు పోసి, సారెపెట్టి ప్రత్యేక పూజలు చేశారు. క్యూలైన్లలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీకాంతాచారి వర్ధంతి

శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు

వేములవాడ, డిసెంబర్ 3: వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్గేటి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, అంగన్‌వాడీ టీచర్లు లిక్కిడి మంజుల, విద్యార్థులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 3: తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతిని మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పారీ శ్రేణులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, నాయకులు సుధాకర్‌రావు, పరశురాములు, సింగారం దేవరాజు, ఎడ్ల లక్ష్మణ్, చందనం శివ, జుబేర్, మధు, నాగరాజు, మీసం రాజం, బాలయ్య, ప్రమోద్, కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

## 'ఆశాలంటే అలుసా?

పీహెచ్‌సీ ఆవరణలో నేలపైన కూర్చున్న ఆశ కార్యకర్తలు

చందుర్తి, డిసెంబర్ 3: ఆశ కార్యకర్తలపై వైద్యులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఆశా డే సందర్భంగా ప్రతినెల మొదటి మంగళవారం వివిధ అంశాలపై శిక్షణస్తుంటారు. కాగా ఏఎన్ఎంలు, వైద్యులు కుర్చీలపై కూర్చుంటే ఆశ కార్యకర్తలను నేలపై కూరొట్టారు. చందుర్తి ఆరోగ్య కేంద్రంలో జరిగిన శిక్షణ సమావేశంలో ఆశ కార్యకర్తలు నేలపై కూర్చొవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దివ్యాంగుల హామీలు నెరవేర్చాలి

కోనరావుపేట, డిసెంబర్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు పల్లం లింగయ్య కోరారు. దివ్యాంగుల దినోత్సం సందర్భంగా మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులకు పింఛన్ పెంచడంతోపాటు బ్యాక్‌లాగ్ పోస్టులు, సబ్సిడీ లోన్లు, ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం, అంత్యోదయ కార్డులు, బస్‌పాస్‌లు అందించాలని కోరారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు నూనె మల్లేశ్‌యాదవ్, దివ్యాంగులు తిరుపతి, వేణు, రవీందర్, భూమయ్య, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## ఒకరి అరెస్ట్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 3: సిరిసిల్ల పట్టణంలోని పెద్దూర్ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద పార్కింగ్ చేసి ఉన్న వాహనలను ధ్వంసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సోమవారం తెల్లవారుజామున డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద బ్లాక్ నంబర్ 33 ఎదుట నాలుగు ద్విచక్ర వాహనాలపై పెట్రోల్ పోసి కాలబెట్టినట్లు బాధితుడు అంకం సందీప్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

## సర్వే బిల్లులు చెల్లించాలి

ముస్తాబాద్, డిసెంబర్ 3: గతంలో చేసిన సర్వేలకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలని వైద్యాధికారి డాక్టర్ గీతాంజలికి మంగళవారం ఆశ కార్యర్తలు వినతి పత్రం అందజేశారు. అనంతరం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ ఆశ కార్యకర్తలు మంజుల, ఎస్ లక్ష్మి, రమణ, సరోజన, కరుణ, అనిత, పద్మ, లక్ష్మి ఉన్నారు.

## ఆశ కార్యకర్తలకు వేతనం అందించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 3: ఆశ కార్యకర్తలకు రూ.18వేల వేతనం చెల్లించి, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాలో జిల్లాలోని ఆశ కార్యర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్, తదితరులు ఉన్నారు.

## స్మశానవాటికలో దొంగతనం

వీర్నపల్లి, డిసెంబర్ 3: బంజేరులో నిర్మించిన స్మశానవాటికలో మరుగుదొడ్ల డోర్లు, ట్యాంక్ చోరీకి గురయ్యాయి. మంగళవారం అటుగా వెళ్లిన గ్రామస్తులు మరుగుదొడ్లకు డోర్లు లేకపోవడాన్ని గుర్తించి కార్యదర్శికి సమాచారం అందించారు. దొంగిలించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేములవాడ రూరల్: కేక్ కట్ చేస్తున్న పట్టణ సీఐ వీరప్రసాద్, అధికారులు

కోనరావుపేట: కనగర్తిలో..

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

కోనరావుపేట, డిసెంబర్ 3: మండల కేంద్రంతోపాటు కనగర్తిలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రధాన కూడళ్లలో మహానీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు పల్లం లింగయ్య, దివ్యాంగుడు రాజిరెడ్డి ఉన్నారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆడెపు రాజేశం అధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ హెచ్ఎం మదన్‌లాల్, టీచర్లు, దివ్యాంగులు ఉన్నారు.

*దివ్యాంగులకు అండగా ఉండాలి*

వేములవాడరూరల్, డిసెంబర్3: దివ్యాంగులకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ వీరప్రసాద్, ఎంతవో బన్నాజీ, ఎంపీడీవో శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి సతీశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, సమాజంలో దివ్యాంగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించిన కత్తి జయలక్ష్మిని అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇక్కడ ఫిజియోథెరపిస్ట్ మయూరి, సీఆర్పీలు, దివ్యాంగులు, తదితరులు ఉన్నారు.

## త్రోబాల్ పోటీల్లో గొల్లపల్లి ప్రథమస్థానం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 3: ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం జరిగిన త్రోబాల్ పోటీల్లో గొల్లపల్లి జట్టు ప్రథమ స్థానం సాధించింది. రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో రాష్ట్రం నుంచి 26జట్లు పాల్గొనగా గొల్లపల్లి జట్టు ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ అనిల్ తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆయకట్టుకు సాగునీరందిస్తాం

మాట్లాడుతున్న నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి

గంభీరావుపేట, డిసెంబర్ 3: నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పరిధిలోని 10వేల ఎకరాలకు సాగునీరందిస్తామని నీటి పారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. యాసంగి పంటలకు సాగునీటి విడుదలపై మంగళవారం ప్రాజెక్టు అతిథి గృహంలో ఆయకట్టు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఈ మాట్లాడారు. గంభీరావుపేట మండలంలో 3వేలు, ముస్తాబాద్ మండలంలో 7వేల ఎకరాలకు ప్రాజెక్టు నుంచి సాగునీరందిస్తామని తెలిపారు. ఈ నెల 5న ఎడమ కాలువ, 10న కుడి కాలువ నుంచి సాగునీరు విడుదల చేస్తామన్నారు. రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇక్కడ రైతులు వంగ సురేందర్‌రెడ్డి, పెద్దవేని వెంకటియాదవ్, గొర్రె కిశోర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, రమేశ్, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## దుప్